# మచ్చలు

**- యం. భండారి**



యశోద తన నుదిటిపై ఉన్న గాయపు మచ్చను ఎంతో అపురూపమైన ఆభరణంలా చూసుకుంటుంది. మొగుడు పోయాక బొట్టు పెట్టుకోవడం మానేసినా ఈ మచ్చని తనివితీరా చూసుకోవడానికి రోజుకి ఎన్నిసార్లైనా అద్దం దగ్గరికి వెళుతుంది. ఆ మచ్చపై తన చేతితో స్పృశించి కూడా చూసుకుంటుంది.

ఇదేంటి? ఇలాంటి గాయాలు గత చేదు అనుభవాల్నే గుర్తు చేస్తాయి కదా! ఈ గాయమేంటి ఈవిడ దృష్టిలో ఇంత విలువైందిగా మారింది?

నిజమే కొన్ని ఆక్సిడెంట్ల కారణంగానో లేక భర్తల, ఇతరుల కిరాతకాల కారణంగానో గాయాలు తగిలి ఇలాంటి మచ్చలేర్పడతాయి.

యశోద గాయం కూడా రెండోకోవకే చెందింది. కాకపోతే భగవంతుడంటి (భగవంతుని సన్నిధికి చేరుకున్న) భర్తచేసిన గాయం మాత్రం కాదు.

యశోద యవ్వన ప్రాయంలో ఎంత అందంగా ఉండేదంటే చెప్పదు. చెబితే ఐశ్వర్యారాయి లాంటి విశ్వసుందరిలు తమకంటే అందగత్తె ఈలోకంలో ఉందన్న విషయం తెలిస్తే ఉడుక్కుని ఛస్తారు.

అయినా ఎంత అందం ఉన్నా పేదరికానికి ఓ రాకుమారుడు లభిస్తాడా?

ఇంకా నయం సెకండ్ హాండ్ వాడే అయినా మంచి గుణవంతుడే అయిన ఆనంద రావుకిచ్చికట్టబెట్టారు. యశోద ఏనాడు కలలుకనలేదు. కాబట్టి లభించిన వాణ్ణే ప్రాణసఖుడిలా గుండెల్లో నిలుపుకుని కాపురం చేయసాగింది.

కాకపోతే సెకండ్‌హాండ్ ఆనందరావుకు మొదటి భార్యద్వారా ఓకొడుకు, ఓకూతురు పుట్టారు. కూతురు పసిపిల్ల అయినందున యశోద రెండు చేతులు చాచగానే కన్నతల్లికి, సవతితల్లికి తేడాతెలియని వయస్సు కాబట్టి యశోద ఒడిలోకి చేరగలిగింది. కానీ కొడుకు పెద్దవాడు కదా! అందుకే సవతి తల్లిని తన తల్లి స్థానంలో చూడలేక దగ్గరకు రాబోతున్న యశోదపై కోపంతో చేతికందిన దాన్ని విసిరి కొట్టాడు.

అయినా యశోద వెనక్కి తగ్గలేదు. స్పృహతప్పి పడబోతూకూడా. ఆ పసివాణ్ని అక్కున చేర్చుకుని భర్తకొట్టబోతుంటే అడ్డుకుంది.

వాడేదో పసితనంతో సవతితల్లుల గురించి గిట్టని వాళ్ళు చెబితే యశోద తలైతే పగలగొట్టాడు. కానీ యశోదలో అమ్మతనానికి చాలా తొందరగానే పడిపోయాడు. అసలు కన్నతల్లి పేరు కూడా మరచిపోయాడు. వాడికి తాను చేసిన తలపైగాయం చూసినప్పుడల్లా గుండెల్లో కెలికినట్లవుతుంది. కొన్ని లక్షలసార్లు క్షమాపణ చెప్పుకుని ఏడ్చేసి ఉంటాడు. యశోద పిచ్చి కాకపోతే మరేంటి. పరిపూర్ణ స్త్రీ అయివుండి తనకు పిల్లలు పుడితే వాళ్ళను సరిగ్గా చూసుకోలేనేమోనని తనలోని అమ్మతనాన్ని చంపుకుని గొడ్రాలిగానే మిగిలిపోయింది. భర్త పోయాక ఈ ఇద్దరు పిల్లలే లోకం ఈవిడకు.

ఒంటిపైన గాయాల్ని, మచ్చల్ని ప్లాస్టిక్ సర్జరీ ద్వారా సరిచేయవచ్చునని మధుగాడు చాలా చిన్న వయస్సులోనే తెలుసుకుని యశోదను ప్లాస్టిక్ సర్జన్ దగ్గరికి తీసుకువెళ్ళటానికి ఎంతో ప్రయత్నించాడు. యశోద ఆ మచ్చను తుడిపేసుకోవడానికి అస్సలు అంగీకరించడంలేదు. మధు హైయ్యర్ స్టడీకై స్టేట్స్ వెళ్ళినపుడు ఆ గాయాన్ని స్పృశిస్తే కొడుకు తన దగ్గరే ఉన్నట్లనిపించేదట ఈ యశోదమ్మ తల్లికి.

కొడుకు బాధపడుతుంటే చూడలేక బయటికి వెళ్ళేటపుడు మాత్రం ఆగాయపు మచ్చ కనబడనీయకుండా ఉత్తర భారతీయ మహిళల్లా తలనిండుగా కొంగు కప్పుకునేది. అయినా ఎవరో ఒకరికి మధుగాడు వెంట ఉన్నప్పుడే కంటబడేది. ఆ మచ్చేమిటని అడిగేవారు. ప్రతిసారి ఏదో ఒక అబద్ధం చెప్పేది. పెళ్ళీడొచ్చిందని మధుకు ఓపిల్లను చూడడానికి వెళ్ళారు. "పెళ్ళికి వెళుతూ పిల్లిని చంకలో పెట్టుకెళ్ళినట్లు" పాపం మధు తల్లికి, చెల్లికి నచ్చితేనే చేసుకుంటానని వెంట తల్లితోపాటు తుంటరి చెల్లెల్ని వెంటబెట్టుకెళ్ళాడు. సౌమ్య ఉత్తప్పుడే అన్నను ఆట పట్టిస్తుంది. అలాంటిది పెళ్ళిచూపుల్లో కాబోయే వదినకి వంకలు పెట్టే అధికారం నిండుగా ఉన్నదాయె? తన హక్కును వాడుకోదా?

మొదట బుద్ధిమంతురాలిలానే కూర్చున్నది. పెళ్ళికూతుర్ని తీసుకురాక మునుపే స్వీట్లు, కారాలు పెడితే లాగించేసింది. తీరా పెళ్ళికూతుర్ని తీసుకు రాగానే పాదుషా దర్పం వలకబోస్తూ వంచిన తల ఎత్తమంది. ఇక చూస్కో పెళ్ళికూతుర్ని చూసి ఒకటే నవ్వడం మొదలుపెట్టింది. నిజానికి వేరే సమయాల్లో సౌమ్య నవ్వుతుంటే ముత్యాలు రాలుతున్నవేమోనని దోసిళ్ళు పడతారు. కానిప్పుడు పెళ్ళికూతురు తరపువాళ్ళు బిక్కచచ్చిపోయారు. ఏం చూసి నవ్వుతుందో అర్థంకాక సౌమ్య నవ్వడానికి కారణం అర్థం చేసుకున్న యశోదకూడా నవ్వడం ప్రారంభించింది. మధు వీళ్ళిద్దర్ని పైకేమీ అనలేక కళ్ళతోనే గద్దించి చూశాడు. ప్చ్ గండిపడ్డ ప్రవాహంలానే ఉంది.

ఇక పెళ్ళికూతురికైతే తనలో ఏం లోపం చూసి నవ్వుతున్నారో అర్థంకాలేదు. కళ్ళెమ్మట నీళ్ళు రావడమే ఆలస్యం. యశోద తమాయించుకుని "అన్నయ్యగారు మీ అమ్మాయి సాక్షాత్తు లక్ష్మీదేవే. సందేహం లేదు. మేం నవ్వడానికి కారణం మీ అమ్మాయిలో లోపం కాదు. వేరే విషయం వుంది. ఇక మావాడు మీపిల్ల నచ్చిందన్నాకే వచ్చాం. కట్న కానుకలు, బాధర బంధీలు లేకుండా ఇదిగో ఇప్పుడే కట్టుబట్టల్తో పంపిస్తామన్నా తీసుకువెళ్ళడానికి మేం సిద్ధమే" అనే సరికి ఊపిరైతే పీల్చుకున్నారు. కానీ పెళ్ళికూతురు ఎంటరవ్వడం తోటే వీళ్ళు నవ్వడం ప్రారంభించారు. కాబట్టి ఓ వృద్ధురాలు ధైర్యంగానే నిలదీసింది. వీళ్ళు నవ్వడానికి కారణం. నిజమే

**సిస్టర్ నివేదిత జన్మదినం**

28 అక్టోబర్, 1867న ఐర్లండులో జన్మించిన ఈమె 1896లో లండన్‌లో ఒకచోట భారతస్త్రీ గురించి వివేకనందుని ఉపన్యానం విని ప్రభావితురాలై 1898లో భారత దేశానికి వచ్చింది. మార్గరెట్ ఎలిజబెత్ నోబుల్ అనే తన పేరును సిస్టర్ నివేదితగా మార్చుకున్నది. 1899 మార్చిలో కలకత్త నగర ప్రజలకు ప్లేగ్ సోకినప్పుడు ఆమె శిష్యురాండ్రతో కలిసి ఎంతోసేవ చేసింది. భారత స్త్రీల పవిత్రత, ఆచారాలను గూర్చి చికాగో మొదలైన నగరాలలో ఉపన్యసించింది.

పెళ్ళికూతురు ఒకప్పటి వయసున్నప్పలో ఉన్నప్పటి యశోదకు ఎందులో తీసిపోని అందం. కాకపోతే అచ్చు గుద్దినట్టు.పాపం యశోదకున్నట్టే నుదుటిమీద ఓ "మచ్చ" ఉంది. ఆమచ్చ ఏర్పడటానికి కారణం అడిగింది. గొప్ప కారణమేమీ లేదు. ఏదో చిన్నప్పుడు పిచ్చి కుక్క తరుముతుంటే పరుగెత్తుతూ, ఓబండరాయి మీద పడ్డది. అదేగాయం మచ్చలా మిగిలింది, అదే చెప్పారు.

### కమలాదేవి ఛటోపాధ్యాయ

ఈమె భర్త హరీంద్రనాథ ఛటోపాధ్యాయ. కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ స్థాపక సభ్యురాలు, అఖిలభారత మహిళా సభ, అఖిల భారత హస్తకళల బోర్డు ప్రపంచ హస్తకళా మండలి, థియేర్ ఆర్ట్స్ మ్యూజియం మొదలైన సంస్థలలోఉన్నత పదవులు నిర్వహించిన. ఈమె 29-10-1988న మరణించింది కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్,బెనారస్ యూనివర్సిటీ D.Litt., శాంతినికేతన్ 'దేశికోత్తమ' బిరుదులను, రామన్ మెగసేసే అవార్డును పొందింది.

ఇక యశోద కాబోయే వియ్యాలవారి ముందు ఏదీ దాచలేక తన నుదుటిపై పసితనంలో మధు చేసిన గాయం గురించి, ఈ మచ్చ కారణంగా ఇప్పటికీ బాధపడుతుండడం గురించి చెబుతుంటే అందరేమోగాని పెళ్ళికూతురు నిండుగా ప్లాటయిపోయింది. ఎప్పుడో చిన్నప్పుడు చేసిన పొరపాటుకి ఇప్పటికీ బాధపడే మధు అంటే ఏపిల్ల ఇష్టపడదండి?

"అన్నయ్యగారు. చంద్రుడిలో మచ్చను చెరిపేసే శక్తి మనకు లేకపోవచ్చు. కానీ మాకోడలి పిల్లకు మేమే ప్లాస్టిక్ సర్జరీ ద్వారా ఈ మచ్చను చెరిపేయిస్తాం. మీరు మాత్రం దగ్గరలో ముహుర్తాలుంటే చూడండి".

"అక్కరలేదు. ఆ మచ్చ అలాగే ఉండనీండి" అంటూ మధు అనే సరికి ఆశ్చర్యపోయారందరు. "అవును నాలాంటి తల్లిని కొట్టిన పాపాత్ములకు ఎల్లప్పుడు గుర్తుచేయడానికి జీవితాంతం తోడుండే మీ అమ్మాయి నుదుటిపై కూడా ఆమచ్చ అలాగే వుండనీయండి" ఈసారి పెళ్ళికూతురి కళ్ళల్లో ఆనంద భాష్పాలే ఉబికి రాసాగాయి.

నాలుగు వేళ్ళు నోట్లోకి వెళ్ళడానికే కష్టమవుతున్నట్టి పేదరికంలో పుట్టింది. ఉండడం ఎంత అందంగా వున్నా ఈ మచ్చ కారణంగానే ఎన్నో సంబంధాలు వెనుదిరిగాయి. ప్లాస్టిక్ సర్జరీ పేరుకూడా విని ఎరుగదు. మధు ఆమచ్చని అలాగే ఉండనీ అంటు బాహ్య సౌందర్యంకంటే అంతః సౌందర్యానికి విలువిచ్చే గొప్ప మనసున్న మధుకు చేతులెత్తి మొక్కాలనిపించింది.

"వదినా నిజానికి నీకు, అమ్మకు కూడా ఈమచ్చలు ఇంకాస్త అందాన్నే తెస్తున్నవి. అన్నయ్య చెప్పినట్లు ఆమచ్చని అలాగే వుండనీ కాకపోతే పెళ్ళయ్యాక ఎవ్వరడిగినా నా మొగుడు తప్పతాగొచ్చి కొట్టాడనే చెబుతూ వుండు అప్పుడే వీడి తిక్క కుదురుతుంది" అంటుంటే ఒక్క మధు తప్ప అందరూ నవ్వేశారు.

ఇక యశోదమ్మ ఆప్యాయంగా పెళ్ళికూతురు దగ్గరకు వెళ్ళి అదే మచ్చమీద ముద్దాడితే పెళ్ళికూతురు రుక్మిణి తల్లిలేని పిల్ల కదా! అమ్మ స్పర్శననుభవిస్తున్న అనుభూతి కలిగింది.

చంద్రుడిలోని మచ్చ లోకానికి ఎలాంటి అభ్యంతరం లేకున్నా నిన్నటివరకు తనకున్న ఈమచ్చ తన జీవితానికే మచ్చ అని కుమిలిపోయేది. అలాంటిది అత్తవారినుండి కితాబులందిస్తుంటే చేతిని ఆ మచ్చపై వేసుకుని ఆప్యాయంగా నిమురుకుని చూసింది సిగ్గుమొగ్గల పెళ్ళికూతురు. ★


**రిఫ్రిజిరేటర్ మరియు ఎయిర్ కండీషనింగ్ కోర్సు**

**SETWIN**
(GOVERNMENT AP SOCIETY)
FRACHISE CENTRE

రిఫ్రిజిరేటర్, బాటిల్ కూలర్, ఏ.సి. స్ప్లిట్, ప్యాకేజ్, సెంట్రల్ ప్లాంట్ నందు అత్యుత్తమ శిక్షణ.

IAC ENGINEERS

27-12-51, అలీబేగ్ స్ట్రీట్,
విజయకృష్ణ సూపర్ బజార్
ఎదురు సందు, విజయవాడ-2.
ఫోన్: 0866-2578495
సెల్: 98481 46605